RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 326 పేజీలు : 6 వెల: రూ : 2 బుధవారం , 17- ఏప్రిల్ 2024

# బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే

## రాజ్యాంగాన్నే మార్చేస్తారట : కేటీఆర్

ఆదిలాబాద్ - : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్నే మార్చేస్తామని ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు మాట్లాడుతున్నారని కేటీఆర్ తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చేస్తే ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు మాయమయ్యే పరిస్థితి ఉందన్నారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.ఈ దేశానికి ప్రమాదం బీజేపీతోనే అని కేటీఆర్ పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ ఎంపీ, కర్ణాటకకు చెందిన మరో ఎంపీ, మధ్యప్రదేశ్‌కు చెందిన ఓ బీజేపీ అభ్యర్థి బహిరంగంగా చెబుతున్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో మూడింట రెండొంతుల మెజార్టీ వస్తే రాజ్యాంగాన్నే మార్చేస్తాం.. రిజర్వేషన్లు ఎత్తేస్తాం. ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్లు అన్నింటిని తీసిపారేస్తాం అంటున్నారు. కాబట్టి కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు మాయమయ్యే పరిస్థితి ఉంది. నేనేదో అక్కసుతో, కోపంతో చెప్పట్లేదు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త కార్యక్రమం స్టార్ట్ చేశారు. డిజిటల్ ఇండియా, మేకిన్ ఇండియా, ఫిట్ ఇండియా, స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా.. ఇవన్నీ ఏమయ్యాయో ఎవరికీ తెలియవు. కొత్తగా ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారు. గత ఎన్నికల ముందు ఆదిలాబాద్‌లోని సీసీఐ తిరిగి తెరుస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాటిచ్చారు. కానీ ఆ పని కాలేదు. ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటే ఒక లాభం ఉంటంది ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ల వారీగా ఉద్యోగాలు వస్తాయి. అదానీకో, అంబానికో అమ్మేస్తే




రిజర్వేషన్లు ఉండవు. కేంద్రంలో ఉండే ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ అమ్మేసింది బీజేపీ ప్రభుత్వం. అదే మార్గంలో రాజ్యాంగాన్ని మార్చేసి ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు లేకుండా చేయాలన్నదే బీజేపీ పంతం. కాబట్టి దళిత, గిరిజన సోదరులు బీజేపీ ఎత్తుగడలను గ్రహించి ఓటేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# రొయ్యకు మీసం, బాబుకు మోసం

## పుట్టుకతో వచ్చినవే - ఏపీ సీఎం జగన్



అమరావతి : ఏపీలోని ప్రతిపక్ష నాయకులపై సీఎం వైఎస్ జగన్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా భీమవరంలో నిర్వహించిన మేమంతా సిద్ధం కార్యక్రమంలో మాట్లాడారు. కొంగ జపం చేస్తున్నావని చంద్రబాబు ను, పెళ్లిళ్ల వ్యవహారాన్ని పవన్‌కల్యాణ్ ను ప్రశ్నించినందుకు తనపై కోపాన్ని పెంచుకున్నారని ఆరోపించారు. రాళ్లు వేయండి.. అంతం చేయండని పిలుపునిస్తున్నారని ఆరోపించారు.రొయ్యకు మీసం, బాబుకు మోసం పుట్టుకతో వచ్చినేవనని దుయ్యబట్టారు. ఏపీలో అమలవుతున్న సంక్షేమ , రైతు రాజ్యాన్ని చంద్రబాబు కూటమి అంతం చేయాలని చూస్తుందని ఆరోపించారు. పేదలకు మంచి చేయడం వల్ల ఓర్వలేక అన్ని పార్టీలు కలిసి ఒక్క జగన్ మీద దండయాత్రలు చేస్తున్నారని విమర్శించారు. ఐదేండ్లలో లంచాలు, వివక్ష లేకుండా 2.72 వేల కోట్లు సంక్షేమానికి ఖర్చుచేశామని తెలిపారు.అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేశామని వివరించారు. 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసినా చంద్రబాబు పేదలకు మంచి చేసే పథకం ఏది అమలు చేయలేదని, సాధ్యం కాని హామీలు ఇస్తున్న వారిపై ఓటు వేసే ముందు జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# ఇప్పుడే బీఆర్ఎస్ ఎంపీల అవసరం

## -సుల్తాన్‌పూర్‌లో కేసీఆర్



తాను రాజకీయంగా ఎదగడానికి మెతుకు సీమ ఎంతో అండగా నిలిచిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. తెలంగాణ కోసం కొట్లాడటానికి బలాన్ని ఇచ్చింది మెతుకు సీమ అని పేర్కొన్నారు. మెదక్, జహీరాబాద్ లోక్‌సభ సెగ్మెంట్లకు సంబంధించిన ఎన్నికల శంఖారావాన్ని కేసీఆర్ మంగళవారం ప్రారంభించారు. సుల్తాన్‌పూర్‌లో ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రసంగిచారు.

# ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్.. అతిపెద్ద స్కామ్

## - రాహుల్ గాంధీ




డిల్లీ :ఎలక్టోరల్ బాండ్లు భారీ వసూళ్ల దందా స్కీమ్‌గా కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం ఈ స్కీమ్‌ను బీజేపీ ప్రభుత్వం తీసుకువస్తే దాతల పేర్లను ఎందుకు దాస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్లు నరేంద్ర మోదీ మాస్టర్ స్కీమ్ అని, ఈ పథకం వెనుక ప్రధాన సూత్రధారి ఆయనేనని రాహుల్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్ల వివరాలు కోరిన తర్వాత కూడా డేటా విడుదలను అడ్డుకుంటున్నది ఎవరని ప్రశ్నించారు.ఎన్నికల బాండ్లు దోపిడీయేనని, వీధుల్లో మామూళ్లు వసూలు చేసే అతిపెద్ద వసూళ్ల స్కీమ్ ఇదేనని మండిపడ్డారు. కోజికోడ్‌లో ఎన్నికల ప్రచారంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల బాండ్లు ఎన్నికల్లో బ్లాక్ మనీని నిరోధించేందుకు ప్రవేశపెట్టారని, దీన్ని విమర్శిస్తున్న విపక్షాలు ఆపై పశ్చాత్తాపడతాయని ఏఎన్ఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని వ్యాఖ్యానించిన అనంతరం రాహుల్ ఎన్నికల బాండ్ల వ్యవహారంపై స్పందించారు.ఇక అంతకుముందు కోజికోడ్‌లో జరిగిన రోడ్‌షోలోనూ ఎన్నికల బాండ్ల పథకంపై మోదీ లక్ష్యంగా రాహుల్ విమర్శలు గుప్పించారు. అతిపెద్ద అవినీతి కుంభకోణాన్ని ప్రధాని మోదీసమర్థించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. భారత పారిశ్రామికవేత్తల నుంచి కోట్ల రూపాయలను ఎన్నికల బాండ్ల రూపంలో బీజేపీ దండుకున్నదని విమర్శించారు. ఎన్నికల బాండ్లు రాజ్యాంగవిరుద్ధమని ఈ ఏడాది ఫిబ్రవరిలో వీటిని సుప్రీంకోర్టు నిలిపివేసింది.

# ఇరాన్ క్షిపణులు, డ్రోన్లను ఎక్కువగా కూల్చింది అమెరికానే.. ఇజ్రాయెల్ కాదు



వాషింగ్టన్: ఈ నెల 13న ఇజ్రాయెల్ వైపు ఇరాన్ ప్రయోగించిన 330కుపైగా క్షిపణులు, డ్రోన్లలో ఎక్కువ శాతం కూల్చింది ఇజ్రాయెల్ కాదు అమెరికా అని తెలుస్తున్నది. ఇరాన్ దాడి డేటాను విశ్లేషించిన అమెరికా సంస్థ ఈ మేరకు ఒక నివేదికలో పేర్కొంది. ఇజ్రాయెల్‌కు చేరుకునేలోపు సగానికిపైగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లను అమెరికా యుద్ధ విమానాలు ధ్వంసం చేశాయని ఆ దేశ సైనిక అధికారులు తెలిపారు. ఇరాన్ ప్రయోగించిన ఆయుధాల్లో సగానికిపైగా సాంకేతికంగా విఫలమయ్యాయని చెప్పారు. మిగతా సగం క్షిపణులు, డ్రోన్లలో 80 శాతానికిపైగా అమెరికా ధ్వంసం చేసిందని అమెరికన్ వార్తా సంస్థ 'ది ఇంటర్‌సెప్ట్'కు తెలిపారు. అయితే ఏ మిలిటరీ బేస్ నుంచి యుద్ధ విమానాల ద్వారా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లను అమెరికా అడ్డుకున్నదో అన్నది వెల్లడించలేదు.

# హై లైట్స్

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్.. 29కి చేరిన మృతుల సంఖ్య



ఛత్తీస్‌గఢ్ - : ఎన్‌కౌంటర్ మృతుల సంఖ్య మరింత పెరిగింది. ఎన్‌కౌంటర్ జరుగుతున్న ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు చెందిన మరికొన్ని మృతదేహాలు లభ్యమయ్యాయి. ముందుగా 18 మంది మరణించినట్లుగా వెల్లడించిన పోలీసులు.. మరో 11 మృతదేహాలు లభ్యం కావడంతో మృతుల సంఖ్య 29కి చేరినట్లు ప్రకటించారు. కాంకేర్ జిల్లా కల్పర్ అడవిలో భద్రతాబలగాలకు, పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి. తూటాల వర్షం కురుస్తోంది.

ఈ ఎన్‌కౌంటర్‌లో ఇప్పటికే 29 మంది మావోయిస్టులు మృతి చెందగా.. ఎదురుకాల్పుల్లో బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలయ్యాయి. చోటి బిటీయా పోలీసు స్టేషన్ పరిధిలోని కల్పర్ అడవిలో పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఘటనా ప్రాంతంలో పోలీసులు ఏకే47 తుపాకులు, ఇతర ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

## గుజరాత్‌లో కేజ్రీవాల్ భార్య ప్రచారం..

న్యూఢిల్లీ : గుజరాత్‌లో లోక్‌సభ ఎన్నికల స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) విడుదల చేసింది. లిక్కర్ పాలసీ కేసులో అరెస్టై జైలులో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, సీనియర్ ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్‌తోపాటు కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవంత్ మాన్ సింగ్ ఈ జాబితాలో ఉన్నారు. గుజరాత్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసం 40 మందితో కూడిన స్టార్ క్యాంపెయినర్ల జాబితాను ఎన్నికల కమిషన్ (ఈసీ)కు ఆప్ సమర్పించింది. ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు సంజయ్ సింగ్, రాఘవ్ చద్దా, సందీప్ పాఠక్ పేర్లు కూడా ఉన్నాయి. అయితే రాజ్యసభ సభ్యులైన హర్భజన్ సింగ్, స్వాతి మలివాల్ పేర్లు జాబితాలో మిస్ అయ్యాయి.

కాగా, గుజరాత్‌లోని 26 లోక్‌సభ స్థానాలకుగాను కేవలం రెండు సీట్లలో ఆప్ పోటీ చేస్తున్నది. బరూచ్ నుంచి చైతర్ వాసవ్, భావ్‌నగర్ నుంచి ఉమేష్ మక్వానాను బరిలోకి దింపింది. 'ఇండియా' బ్లాక్‌తో సీట్ల పంపిణీ కారణంగా మిగతా 24 స్థానాలను కాంగ్రెస్ పార్టీకి వదిలేసింది.








# రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిద్దాం







**– ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**ఉప్పల్, ఏప్రిల్ 16( వాస్తవ తెలంగాణ ):**మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం లో ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి జహంగీర్ లు పాల్గొన్నారు.ఉప్పల్ ఎస్ ఎల్ ఎన్ ఎస్ ఫంక్షన్ హాలులో మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి జహంగీర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. స్థానికంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండే రాగి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించి కారు గుర్తుపై ఓటు వేయించాలని విజ్ఞప్తి చేశారు. తనను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లుగానే రాగి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి జహంగీర్ మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించుకొని ప్రచారం చేసి గెలిపించాలని సూచించారు. రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించుకొని కేసీఆర్ కు బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ సమావేశానికి డివిజన్ టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వాసు ,డివిజన్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జవహర్ బాల్ మంచ్ జిల్లా కో ఆర్డినేటర్ గా కొడారి వెంకటేష్.



రామన్నపేట – వాస్తవ తెలంగాణ న్యూస్ : జవహర్ బాల్ మంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా కో– ఆర్డినేటర్ గా భువనగిరి పట్టణానికి చెందిన కొడారి వెంకటేష్ ను నియమించినట్లు జవహర్ బాల్ మంచ్ (జే బి ఎం) రాష్ట్ర కో– ఆర్డినేటర్ చెరుకు కిరణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చెరుకు కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాలల హక్కులను కాపాడుటకు, భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న జాతీయ నాయకుల జీవిత చరిత్రను సమగ్రంగా నేటి బాలలకు అందించటానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిల్లా జవహర్ బాల్ మంచ్ కో– ఆర్డినేటర్ కొడారి వెంకటేష్ మాట్లాడుతూ తనను జిల్లా కో– ఆర్డినేటర్ గా నియమించిన జవహర్ బాల్ మంచ్ జాతీయ కన్వీనర్ అశోక్ మరిదాస్, రాష్ట్ర కో– ఆర్డినేటర్ చెరుకు కిరణ్ కుమార్, రాష్ట్ర చైర్మన్ మామిడి రుషికేశ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులకు కొడారి వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్మూర్లో బిఆర్ఎస్ పార్టీ కి భారీ షాక్



ఆర్మూర్ ఏప్రిల్ 16 వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆర్మూర్ నియోజకవర్గ పరిధిలోని ఆర్మూర్ మండల ఎంపీపీ పస్క నర్సయ్య , ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ లింగ గౌడ్ ,ఆర్మూర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి , మరియు ఎంపిటిసిలు శ్రీనివాస్ గౌడ్ , మహేష్ , ఎం సి గంగారెడ్డి ,హన్మాండ్లు ,భూమన్న , మాజి సర్పంచ్ లక్ష్మీ నారాయణ ,మగ్గిడి దేవా రెడ్డి , బిఆర్ఎస్ ఆలూర్ గ్రామ అధ్యక్షులు మండల రజనీకాంత్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాలు మల్లేష్ ,కొత్తూరు సునీల్ , మగ్గిడి దేవా రెడ్డి మంగళవారం రోజున హైదరాబాద్ గాంధీ భవన్ లో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి అద్వర్యం లో, ఎమ్మెల్సీ మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఎంపీ అభ్యర్థి తటిపత్రి జీవన్ రెడ్డి మరియు జిల్లా అద్యక్షులు మానాల మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ నాయకులు దెగాం ముత్యం రెడ్డి, మామిడిపల్లి మాజి సర్పంచ్ మారుతిరెడ్డి ,రాజు భాయ్ ,చిట్టి రెడ్డి ,భుపేందర్ పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం: పరమేశ్వర్ రెడ్డి



ఉప్పల్, ఏప్రిల్ 14( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రామంతాపూర్ డివిజన్,కామాక్షిపురం కాలనీకి సంబంధించిన ఎస్ .సునేహ అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించాలని కాంగ్రెస్ నాయకుడు పాశికంటి నాగరాజ్ తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా రూ. 85000/బి లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. మంగళవారం ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంగా మారిందని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే మంజూరు చేస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాసికంటి నాగరాజు పాల్గొన్నారు.

# ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి సమక్షంలో నాగల్గిద్ద మండల బిఆర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు కాంగ్రెస్ లో చేరిక



వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మరియు జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ సమక్షంలో నాగల్గిద్ద మండలం కరస్గుత్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇస్మాయిల్ సాబ్ ను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఇస్మాయిల్ సాబ్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చేరుతున్నట్లు ఆయన తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా సురేష్ షెట్కార్ పోటీ చేస్తున్న భారీ మెజార్టీ తో గెలిపించాలని ఆశయముతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన పేర్కొన్నారు.నాగల్గిద్ద మండలంలో అన్ని గ్రామాల్లోనూ దళితుల తరపున మైనార్టీల తరపున ఎస్టీల తరపున అన్ని వర్గాల ప్రజల తరపున గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ కు ఎంపీగా గెలిపించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో కలవడానికి సహకరించిన అంబేద్కర్ పూలే సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు అయిన అబ్దుల్ రహీం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై పండరీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా తనకు పార్టీలోకి ఆహ్వానించిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# హబ్సిగూడ కాకతీయ నగర్ హరితవనంలో రాగిడి లక్ష్మారెడ్డి, రజిని దంపతుల ఎన్నికల ప్రచారం





**– పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

హబ్సిగూడ, ఏప్రిల్ 17 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ కాకతీయ నగర్ హరితవనం లో మంగళవారం ఉదయం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, రజిని దంపతులు మార్నింగ్ వాకర్స్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.హరితవనం కాకతీయ నగర్ జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ -2 మార్నింగ్ వాకర్స్ తో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వాటి సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తాను చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను పక్క లోకల్ వాడినని గత 35 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉండి ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న విషయం మీ అందరికీ తెలుసని నన్ను ఆశీర్వదించి పార్లమెంటు పంపాలని కోరారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో పై పూర్తి అవగాహన ఉన్న రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని వాకర్స్ ను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ నగర్ హౌసింగ్ కోపరేటివ్ సొసైటీ ప్రతినిధులు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, కాలేరు జై నవీన్, హబ్సిగూడ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బి.వి చారి, ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి,మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కైలాస్పతి గౌడ్ , మనోహర్, దినేష్, , నాని, మధు, శ్రీనివాస్,నరేందర్ తదితరులు

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

**బీఎంపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రాథోడ్ తో 1500 మంది కాంగ్రెస్ లో చేరిక**

వాస్తవ తెలంగాణ న్యూస్ సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు.అనంతరం జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ మరియు ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి, ఎమ్మెల్సీ రాములు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో 1500 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రకాష్ రాథోడ్ సురేష్ నాయక్ సురేష్ నాయక్ శ్రీనివాస్ నాయక్ వినోద్ రవి నాయక్ రమేష్ నారాయణ నగేష్ గోపాల్ మోహన్ ప్రేమ్ రాజు సర్దార్ వివిధ తాండల ప్రజలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.తదుపరి ప్రకాష్ రాథోడ్ వారు మాట్లాడతు తెలంగాణ పేరు మీద కెసిఆర్ మోసం చేసాడు దేశ ప్రజలను మోడీ మోసం చేసారు కాబట్టి రాబోయే రోజులు వచ్చే ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ వారిని భారీ మెజార్టీ తో గెలిపించాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీలు మరియు మాజీ జెడ్పీటీసీలు



లో ఎంపీటీసీలు %ర% సెల్ ప్రెసిడెంట్ నెహ్రూ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ తండాల ప్రజలు పాల్గొన్నారు.

# కోదండ రామ స్వామి ఆలయంలో పట్నం మహేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి పూజలు







హబ్సిగూడ, ఏప్రిల్ 17( వాస్తవ తెలంగాణ ):హబ్సిగూడలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు.ఆలయంలో మంగళవారం స్వామి వారికి బంగారు కిరీటం అలంకరణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షులు యాదవ రెడ్డి , మల్లారెడ్డి ,కొండల్ రెడ్డి ,జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి ,అరవింద్ రెడ్డి ,ప్రదీప్ రెడ్డి ,భాను రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగి రెడ్డి ,శ్రావణ్ రెడ్డి,గరిక సుధాకర్.. తవిడిపోయిన గిరిబాబు , ఉపేందర్ రెడ్డి గణేష్ నాయక్.,ధర్మేందర్ నాయక్ ,కరిప పవన్ ,విజయ్ కుమార్,రమేష్ నాయక్ రాజుఅన్న ,బాబు రావు ,రాము నాయక్ ,షబ్బీర్ ,జంగీర్ తదితరులు పాల్గొన్నారు

# ఉదయగిరిలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఇందిరమ్మ రాజ్యం కావాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని నెల్లూరు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు తెలిపారు మంగళవారం ఉదయగిరి పట్నంలోని బస్టాండ్ సెంటర్ నందు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాదీపం కాంగ్రెస్ పార్టీ ఒకటే అన్నారు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ పేదలకి నీటి వసతి గాని భూములు కానివ్వండి కొన్ని రిజర్వాయర్లు కానీయండి బాగు చేసిన ఘనత ఒక కాంగ్రెస్దే అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సోము అనిల్ కుమార్ రెడ్డి ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు అలాగే కాంగ్రెస్ పార్టీకి సిపిఎం సిపిఐ లు మద్దతు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిపిఎం పార్టీ నాయకులు నియోజకవర్గ ఇన్చార్జిలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు

# అగ్ని ప్రమాదం జరిగి గుడిసె దగ్ధమైన కుటుంబాన్ని ఆదుకోవాలి

**సిపియం మండల కార్యదర్శి వెంకటేశం**

రామన్నపేట – వాస్తవ తెలంగాణన్యూస్ :లిమునిపంపుల బోటిమీద గూడంలో ప్రమాదవశాత్తు గుడిసే దగ్ధమై నష్టపోయిన కల్లేం యాదగిరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వ అధికారులను కోరారు. సిపియం గ్రామ శాఖ ఆద్వర్యంలో దగ్ధమైన గుడిసేను పరిశీలించి మాట్లాడుతూ యాదగిరి కుటుంబం అత్యంత పేద కుటుంబం కనీసం ఉండటానికి ఇల్లు లేక గుడిసే వేసుకుని జీవనం గడుపుతున్నారు.కుటుంబ సభ్యులు కూలీకి వెల్లిన సమయంలో నిప్పంటుకుని గుడిసేకు అగ్ని ప్రమాదం జరిగింది. ఇంట్లో నగదు,వంట సమాను,బట్టలు తగలబడిపోయినవి. ప్రభుత్వ అధికారులు పరిశీలన చేసి నష్టాన్ని అంచనావేసి యాదగిరి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్,తాల్లపల్లి జితేందర్,జోగుల



శ్రీనివాస్,జంపాలఉమాపతి,తొలుపునూరి చంద్రశేఖర్,గంటెపాక శివ కుమార్,భూడిద భిక్షం,జంపాల ఉమాపతి,నోముల రమేష్,యాదాసు నర్సింహ్మ,మేడి భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి మందిర కల్యాణోత్సవ ఆహ్వానము

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా. సదాశివపేట మండల%శీ% నందికుంది గ్రామంలో 10 .11 వ శతాబ్దం కళ్యాణి చాళుక్యుల కాలం నాటి అతిపూర్వతమైన మందిరం లింగేశ్వర స్వామి వార్షికోత్సవ యుక్త కల్యాణోత్సవ ఆహ్వానము సప్తశ్రీ చంద్రమాన క్రోధినామ సంవత్సర చైత్ర శు"నవమి బుధవారం తేదీ 17 నాలుగో నెల 2024 నుండి చైత్ర శుద్ధ దశమి గురువారం తేదీ 18 నాలుగో నెల 2024 వరకు వార్షికోత్సవ యుక్త కల్యాణోత్సవము జరుపబడును ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం సమయనుసారము భజన హరికథ భగవద్గీత పారాయణం జరుగును





## సదాశివపేట పట్టణ మున్సిపాలిటీ అధికారులు నెలలు గడిచిన పట్టించుకోని పరిస్థితి



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి:సంగారెడ్డి జిల్లా

సదాశివపేట పట్టణంలోని వార్డు నెంబర్ (8) హనుమాన్ నగర్ లో నెలల తరబడి ప్రవహిస్తున్న పట్టించుకోని అధికారులు మురికి కాలువలలో చెత్త చెదారం చేరడంతో డ్రైనేజీ వాటర్ ఎటుపోలేని పరిస్థితులలో 490 సర్వే నంబర్ వెంచర్ లోకి వీధి కాలువల నుండి మురికి నీరు ప్రవహిస్తున్నాయి ప్రక్కన ఉన్న తెలంగాణ క్రీడా ప్రాంగణం శుభ్రం పరిచి చెత్తాచెదారం వదిలేసిన వైనం మురికి నీరు వచ్చి రోడ్లు ధ్వంసం అయిన దుస్థితి మరియు దుర్వాసనతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు ఈ విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ అధికారులు మరియు కమిషనర్ సందర్శించారు అయినా పట్టించుకోని పరిస్థితి పెద్ద దుర్వాసనతో మరియు దోమలతో కాలనీ వాసులకు పెద్ద సమస్యగా మారింది దీనిపైన తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## 45 పాఠశాలలకు మహర్దశ

సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా సదాశివపేట .డి . అంజయ్యమండల విద్యాధికారి, మంగళవారం రోజు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో సమావేశం ఏర్పాటు చేసి 45 పాఠశాలలకు 1కోటి56లక్షల 20వేలతో మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని డి.ఈ రాంకుమార్,ఎంపీడీవో లక్ష్మీ, ఎంఈఓ అంజయ్య, ఏపీఎం నర్సింలు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు వెంటనే ప్రారంభించి, పాఠశాల పునః ప్రారంభం జూన్ 12లోగా అన్ని పనులు పూర్తి చేసుకోవాలి అని తెలుపడం జరిగింది. త్రాగునీటి వసతి, మరుగుదొడ్ల రీపేరు, విద్యుదీకరణ,భవనం మైనర్ రిపేర్ చేసుకోవాలని తెలపడం జరిగింది. అన్ని వస్తువులు నాణ్యమైనవి ఉపయోగించాలని, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, 45 పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ



చైర్మన్లు పరిశీలించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు లక్ష్మయ్య, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల చైర్మన్ లు సిఆర్పిలు మండల విద్యాధికారి, సదాశివపేట,పుల్కల్ మరియు చౌటాకూర్ మండలాల అధికారులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో విజయవంతమైన రక్తదాన శిబిరం




సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా రక్తదానమే మహాదానం తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు, అర్థశాస్త్ర విభాగము మరియు రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి ఆదేశాల మేరకు, సంగారెడ్డి జిల్లా ఆసుపత్రిలోని రక్తదాన విభాగము వారి పూర్తి సహకారముతో విజయవంతంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు రక్తదానంపై ప్రజలలో అనేక అపోహాలు ఉన్నాయని, ఇవి నిజము కావని, రక్త దానం చేయడం వల్ల శరీరానికి ఎటువంటి హాని జరగదని, రక్తదానం వల్ల కాలేయము చెరుకుగా పనిచేయడమే గాక, రక్తదాతకు ఎటువంటి గుండెజబ్బు రాదని, రక్త దానం చేయడం వల్ల క్యాన్సర్ వచ్చి అవకాశాలు చాలా తెల శక్తిని ఎక్కువగా ఉంటుందని తెలిపినారు. రక్తదానము ఇతరుల ప్రాణాలను కాపాడుతుందని, ఎప్పుడైనా, ఎక్కడైనా జరిగే రక్తదాన శిబిరాలలో యువత పాల్గొనుటకు ముందుకు రావాలని, రక్తదానము ప్రాణదానముతో సమానమని, రక్త దానం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న పదిమందిని కాపాడవచ్చు అని తెలిపినారు. ప్రతిఫలం ఆశించకుండా రక్తదానం చేయుటకు యువత ముందుకు రావడమే కాక ప్రజలను చైతన్యపరిచి వారు రక్తాన్ని దానము చేసేటట్లు ప్రోత్సహించాలని, భారత దేశంలో ప్రతి రెండు సెకండ్లలో ఒకరికి రక్తము యొక్క అవసరం ఉందని, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని దానము చేయవచ్చునని తెలిపినారు. కావున ప్రతి ఒక్కరూ సంవత్సరానికి ఒక్కసారైనా రక్తాన్ని దానము చేసి పదిమంది ప్రాణాలను కాపాడడం ప్రధానమని తెలిపినారు

## బిజెపి విజయంతోనే అభివృద్ధి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :మెదక్ గవర్నమెంట్ నుంచి బిజెపి అభ్యర్థి రఘునందన్ రావు విజయంతోని అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డి పట్టణంలో మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఆమె మాట్లాడుతూ కేంద్రంలో 400 సీట్లతో మళ్ళీ బిజెపి అధికారంలోకి వస్తుందని చెప్పారు. అలాంటప్పుడు ప్రతి రాష్ట్రంలోనూ బిజెపి ముందంజలో ఉందని మన మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం లో కూడా ముందంజలో ఉందని ఆమె తెలిపారు. ఇతర పార్టీలకు ఓటు వేయకుండా బిజెపికి ఓటు వేసి రఘునందన్ రావు ను గెలిపించగలరని కోరుచున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు గౌడ్, కౌన్సిలర్



నాగరాజు పాల్గొన్నారు.

## పదవి విరమణ అభినందన సభ

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :శంకర్పల్లి పట్టణంలో నీ ఎస్ ఎం ఫంక్షన్ హాల్ లో రఫీకా ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు




ప్రాథమిక పాఠశాల కొండకల్ యొక్క పదవి విరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులు అదేవిధంగా ఉపాధ్యాయ సంఘ నాయకులు శ్రేయోభిలాశులు శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది ఈ సందర్భంగా రఫీకా బేగం మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ తన యొక్క పాఠశాలల జీవితాన్ని గురించి తన అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మంజుల, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జీవనజ్యోతి, ముఖ్య అతిథులుగా టియుటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డి. మల్లారెడ్డి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లచ్చిరాం, రఘునందన్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం జిహెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షులు జయసింహారెడ్డి, శంకర్పల్లి మండలం అధ్యక్షులు సురేందర్ రెడ్డి, టీయుటీఎఫ్ జిల్లా అధ్యక్ష




ప్రధాన కార్యదర్శులు డేవిడ్, మునీర్ పాషా, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఊరెల్ల విటల్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, టిపియుఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, జంగయ్య, టియుటిఎఫ్ మండల అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి సుదర్శన్, శ్రీనివాస్ చారి, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీమతి ఉదయశ్రీ, కృష్ణ, టియుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు, నారాయణ, సరస్వతీ, జిల్లా సలహాదారులు అంజయ్య, టియుటిఎఫ్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, టియుటిఎఫ్ ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర రావు వక్త మొగులయ్య , టియుటిఎఫ్ గౌరవ సలహాదారులు శ్రీనివాస్ రాజు , ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి, కార్యదర్శులు మోహన్ రెడ్డి,రాముశర్మ, రంగనాథం, వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన అలవి హాస్పిటల్ ఎండి డాక్టర్ చంద్రశేఖర్

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ పరిధిలోని అలవి హాస్పటల్ ఎండి డాక్టర్ చంద్రశేఖర్ ఐడిపిఎల్ లో నూతన ఆస్పటల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విధాల రక్త పరీక్షలను మరియు లివర్ కి సంబంధించిన ఫైబ్రో స్కాన్ లాంటి పరీక్షలను నిర్వహించి వారికి అవసరమైన సూచనలు జారీ చేయడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంతోమంది వైద్య నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి యొక్క సూచనలను తెలియజేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. %వీ%. చంద్రశేఖర్(జనరల్ ఎ.ీ జి షి య్ ం న్ /డయాబెటాలిజిస్ట్) , డా. %వీ% ప్రదీప్ రెడ్డి(పిడియాట్రిషన్) , డా. %దీ% .కళ్యాణి( స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణులు ) , డా. %దీ% . శ్రీనివాసరావు, ప్రసాద్ మరియు నర్సింగ్ మరియు ఇతర పారా మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సౌత్ ఇండియన్ కరాటి మరియు కుంపు ఛాంపియన్ షిప్ పోటీలలో ప్రతిభ చూపిన గజ్వేల్,గోల్డ్ స్టోన్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థు




కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ : సౌత్ ఇండియన్ కరాటే మరియు కుంపు ఛాంపియన్ షిప్ పోటీలను కూకట్పల్లిలోని పొల్లూరి నారాయణ కళ్యాణ మండపం లో కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ ఆర్ ఎస్ కె ఏ చైర్మన్ పర్యవేక్షణలో ప్రవీణ్ కుమార్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గజ్వేల్,గోల్డ్ స్టోన్ హైస్కూల్ వంటిమామిడిలో 41 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ములుగు. గజ్వేల్ విద్యార్థిని, విద్యార్థులు గ్రాండ్ మాస్టర్ ఎన్ దేవేందర్ గౌడ్ సమక్షంలో శిక్షణ తీసుకుంటున్న విద్యార్థిని ,విద్యార్థులు సోమవారం జరిగిన సౌత్ ఇండియా కరాటే, కుంగ్ ఫు పోటీలలో 12 మంది కి బంగారు, 12 రజతాలు, 17 కాంస్యం సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా స్కూల్ మేనే-జ్మెంట్ మాట్లాడుతూ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థిని విద్యార్థులను ప్రతి ఒక్కరు కూడా వారిని ఆదర్శం తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. అదేవిధంగా పిల్లలు చదువుతోపాటు వారి ఆత్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క మహిళల చిన్నతనం నుండి పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని అన్నారు. సౌత్ ఇండియన్ కరాటే మరియు కుంపు ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులు ,విద్యార్థులకు స్కూల్ చైర్మెన్ సావిత్రి సింగ్, డైరెక్టర్స్ బలవంత్ సింగ్ జస్వంత్ సింగ్, ప్రదీప్ సింగ్ వైస్ చైర్మన్ టాస్మో రిఫరీ స్కూల్ మేనేజ్మెంట్ ప్రిన్సిపాల్ సంగమహేశ్వర్ , గ్రాండ్ మాస్టర్ దేవేందర్ గౌడ్ , కోచ్ మోహన్ అభినందనలు తెలిపాడు.

## విద్యుత్ దీపాలతో శ్రీరామ మందిరం ముస్తాబు.

సంగారెడ్డి వాసవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి లోని శ్రీరామ మందిరం శ్రీరామ నవమి వేడుకలకు ముస్తాబయింది. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు ఈనెల 17వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు సీతారాముల కళ్యాణం జరుగుతుందని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. సీతారాముల కళ్యాణం మూసిన తర్వాత ఇక్కడ స్వామివారి కళ్యాణం చేయడం ఆనవాయితీ. అందుకని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చుట్టుపక్కల గ్రామాల నుండి రామ మందిరానికి వచ్చేసి రాముని యొక్క కళ్యాణాన్ని తిలకించాలని తెలిపారు..



## నీళ్ల సమస్య పైన దృష్టి పెట్టాలి శంకర్పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజు జరిగిన సర్వసభ్య సమావేశంలో వైసవి కాలంలో నీల సమస్యలపై చర్చించారు అదృష్టవశాత్తు మన మండలంలో ఎక్కడ కూడా ఇప్పటివరకు మంచినీటి సమస్య లేదు అని సమావేశంలో ఏఈఈ ఆర్ డబ్ల్యు ఎస్ మరియు ఎంపీడీవో అన్నారు. ఇంకా ఎలక్ట్రిసిటీ హెల్త్ తగు డిపార్ట్మెంట్ గురించి సమీక్ష చేశారు అలాగే ఎంజీఎన్ఆర్జి ఎస్ కి సంబంధించి లేబర్స్ కి షెడ్ ఉండే విధంగా చూడాలని ఎంపీడీవో అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని సెక్రటరీలు మరియు స్పెషల్ ఆఫీసర్లు ప్రతి ఒక్కరితో కోఆర్డినేట్ చేసుకోని బాగా పనిచేయాలని సూచించారు సూచించారు. ఎండలు బాగా పెరగడంతో మంచినీటి సమస్యపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవలిక వెంకట్ రెడ్డి, ఎంపీడీవో వెంకయ్య, ఎంఈఓ అక్బర్, మండలంలోని గ్రామ కార్యదర్శులు, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, అధికారులు, పాల్గొన్నారు.

### రామగుండం నియోజకవర్గంలో ఉన్నటువంటి, గోదావరిఖని శ్రీ కోదండ రామాలయం లో అత్యంత వైభవపీతంగా నిర్వహిస్తున్నటువంటి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణంకి ప్రతి ఒక్కరికి ఆహ్వానం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)శ్రీ కోదండ రామాలయం గోదావరిఖని రామగుండం నియోజకవర్గంలో ఉన్నటువంటి అత్యంత వైభవపీతంగా నిర్వహిస్తున్నటువంటి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో వచ్చి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరుకుంటున్నాము ప్రత్యేకత ఏంటంటే అయోధ్య లో భవ్య రామ మందిరం నిర్మాణం చేసుకున్న తర్వాత నిర్వహిస్తున్నటువంటి మొదటి కళ్యాణం మనం గోదావరిఖని రామాలయంలో అత్యంత వైభవంగా మన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నేతృత్వంలో అత్యంత వైభవంగా ఇప్పుడు నిర్వహించుకుంటందుకు మనందరికీ తెలియజేస్తూ అందరికీ ఇదే ఆహ్వానం





## పెద్దపల్లి జిల్లా, రామగుండం నియోజకవర్గమున్సిపల్ కార్పోరేషన్ లో బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న లాబర్ధి సంపర్క్ అభియాన్ కార్యక్రమం.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న లాబర్ధి సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి గోదావరిఖనిలోని 42వ డివిజన్ అడ్డగుంటపల్లి లో కేంద్రప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులను కలుస్తూ భారత ప్రధాని నరేంద్రమోదీ పేద ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ మేనెలలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటువేసి గెలిపించాలని కోరారు ఇంటింటికి తిరుగుతూ 2024 మేనిఫెస్టోలో 14 సంక్షేమ పథకాలు పొందుపరిచారని ప్రజలకు వివరిస్తూ రాబోయే ఐదు సంవత్సరాలు ఉచిత బియ్యం,ముద్ర లోన్ ద్వారా 20 లక్షలు,75 సంవత్సరాల పైబడిన వారికి ఐదు లక్షల రూపాయలు వైద్య సౌకర్యం ఐష్మన్ భారత్ ద్వారా వర్తింపు లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపడతారని వివరించారు మోదీ మూడవసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తారని ఆతరువాత దేశంలో అనేక మార్పులు చేపట్టి భారత దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి ప్రపంచంలో లొనే దేశాన్ని అగ్రభాగాన నిలబెట్టేందుకు కృషి చేస్తారని ప్రజలకు వివరించడం జరిగింది బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ లాబర్ధి కన్వీనర్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,బీజేపీ మాజీ మండల అధ్యక్షులు మామిడి సంపత్,అడ్డురిరాజేష్,నాయకులు కుమ్మరి మల్లేష్,చల్ల వేణు రెడ్డి,పంగ రవి,కాసిపేట సంతోష్,వడ్డేపల్లి సదానందం,దుబ్బాసి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మనవత్వం చాటిన కాంగ్రెస్ పార్టీ జాతీయ ఐ ఎన్ టి యు సి నాయకులు బాబర్ సలీం పాషా మరియు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా(సూర్య మొబైల్ రాజు)రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండోవ డివిజన్ పీకే రామయ్య కాలనికి చెందిన దినసరి కూలి సభాని జెగత్ భర్త సంజయ్ జగత్ గత ఆరు నెలల క్రితం మతిస్థిమితం కోల్పోయి ఇంటి నుండి వెళ్లిపోయిన విషయం తెలిసిందే ఆ సమయంలో మడిపెల్లి మల్లేష్ ఆ కుటుంబాన్ని పరామర్శించి వారి స్థితిగతులు తెలుసుకొని తినడానికి ఇంట్లో బియ్యము నిత్యవసర సరుకులు లేవని వారు తెలపడంతో మడిపెల్లి మల్లేష్ బాదిత కుటుంబానికి ధైర్యం చెప్పి వారికి ఒక నెలకు సరిపడా బియ్యం నిత్యవసర సరుకులు ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో అందజేసి ఆ కుటుంబానికి భరోసాగా నిలిచారు వారు ఉంటున్న ఇంటికి తలుపులు లేవని తెలుసుకొని మంగళవారం రోజున సభాని జగత్ ఇంటికి నూతన తలుపు బిగించారు అనంతరం మడిపెల్లి మల్లేష్ మాట్లాడుతూ పది రోజుల క్రితం ఈకుటుంబానికి విద్యుత్ మీటర్ కూడా అమ్మర్చి ఆ ఇంటికి వెలుగులు నింపమని సభాని జగత్. తో పాటు వృద్ధాప్యంలో ఉన్న అత్త మరియు ఐదుగురు చిన్న పిల్లలతో ఇంటికి తలుపు లు లేకుండా భయంతో బిక్కుబిక్కుమంటూ ఉంటున్నామని దయచేసి మా ఇంటికి తలుపుపెట్టియ్యమని సభాని జగత్ ఆరోజు వేడుకోవడం జరిగిందని వీరి పరిస్థితిని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు బాబర్ సలీం పాషా గారికి నూతన తలుపులకు 5000 రూపాయల ఖర్చు వస్తుందని చెప్పడం జరిగిందని వారు వెంటనే స్పందించి ఆ ఇంటికి నూతన తలుపులు పెట్టడం కోసం తన వంతు సహాయంగా 3000 వేల రూపాయలు అందించారని వారి యొక్క దాతుత్వాన్నికి





ఫౌండేషన్ తరపున మరియు బాదిత కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మల్లేష్ తెలిపారు మిగతా 2000 రూపాయలు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరి సహకారంతో ఈ గృహానికి తలుపు పెట్టియ్యడం జరిగిందని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు ఈ కార్యక్రమానికి సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టి యు సి జాతీయ నాయకులు బాబర్ సలీం పాషాకి మరియు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరికీ సబాని జగత్ కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస-త్తున్నానని మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో పెనుగొండ తిరుపతి, గౌరదీప్, మోహన్ సాత్నాని,రాంప్రసాద్,దానంజయ్, తదితరులు పాల్గొన్నారు

# సొమ్ము మున్సిపాలిటీది సోకు ప్రజాప్రతినిధులది

జిన్నారం, వాస్తవ తెలంగాణ న్యూస్:నిధులు వెచ్చించి మున్సిపాలిటీ నీటి చేస్తుంటే తామే ఉదారంగా నీటి సౌకర్యం కల్పిస్తున్నట్లు కొంతమంది ప్రజాప్రతినిధులు , టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం చేసుకోవడం వారి దిగజారుడు తనానికి నిదర్శనం అని కౌన్సిలర్లు చంద్రయ్య,గోపాలమ్మలు విమర్శించారు. మంగళవారం ఉదయం నీటి సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంకర్లను ఆపి ప్రశ్నించగా అసలు విషయం బయటపడింది. నీటి సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంకర్ల పై బొల్లారం మున్సిపల్ శాఖ పేరు లేకపోవడం గమనార్హం. అలాగే కొంతమంది ప్రైవేటు వ్యక్తులు నీటి సరఫరా గురించి సంప్రదింపులు చేసి ఉండడం పట్ల కౌన్సిలర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపల్ నిధులు వెచ్చించి నీటిసరఫరా చేయడం ద్వారా నీటి ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సౌకర్యం కల్పించడం నిజంగా అభినందనీయం అని వారు పేర్కొన్నారు. కానీ సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అనే చందంగా మున్సిపల్ నిధులు వెచ్చించి నీటిసరఫరా చేస్తుంటే కొంతమంది ప్రజాప్రతినిధులు , టిఆర్ఎస్ నాయకులు తామే సొంత నిధులతో నీటి సరఫరా చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం ఎంతవ-రకూ సమంజసం అని కౌన్సిలర్లు ప్రశ్నించారు. అంతేకాకుండా నీటి





సరఫరా చేస్తున్న వ్యక్తులు కొందరు ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకోవడం పై అధికారులు దృష్టి సారించాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ప్రచారం చేసుకోవడం కోసం టిఆర్ఎస్ నాయకులు ఇలాంటి ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇలాంటి ప్రచారానికి మున్సిపల్ అధికారులు అడ్డుకట్ట వేసి ట్యాంకర్ల పై బొల్లారం మున్సిపాలిటీ పేరు వేయాలని వారు మున్సిపల్ అధికారులకు సూచించారు. తక్షణమే మున్సిపల్ కమిషనర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# కెసిఆర్ ప్రజాఆశీర్వాద సభకు తరలి వెళ్లిన పటాన్చెరు బిఆర్ఎస్ శ్రేణులు

**జెండా ఊపి కార్ల ర్యాలీ ప్రారంభించిన ఎంఎల్ఏ జిఎంఆర్**

**500 కార్లలో బయలుదేరిన పార్టీ నాయకులు, కార్యకర్తలు**



పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆందోల్ నియోజకవర్గం సుల్తాన్పూర్ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు పటాన్చెరు శాసనసభ్యులకు కూడా మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స-మారు 500 కార్లలో ర్యాలీగా బయలుదేరి సభా ప్రాంగణానికి తరలి వెళ్లారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీని ఎంఎల్ఏ జిఎంఆర్ జెండా ఊపి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్ఏ జిఎంఆర్ మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అత్యధిక స్థానాలు గెలవడంతో పాటు, మెదక్ గడ్డపై మరోసారి గులాబీ జెండాను రెపరెపలాడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా వైఎస్ఆర్సిపి ఉదయగిరిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని బీసీ కాలనీ స్టేట్ పేట ప్రాంతాల్లో ఉదయగిరి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోడలు నిహారిక రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. గడిచిన ఐదేళ్లలో జగనన్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జి. ఓబుల్ రెడ్డి మాజీ కొట్టాలపల్లి సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి జడ్పిటిసి మోడీ రామాంజనేయులు మూలే సుబ్బారెడ్డి సొసైటీ అధ్యక్షులు రమణారెడ్డి వైఎస్ఆర్సిపి జిల్లా వర్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గడియాల్సి ఎస్ దాని వైఎస్ఆర్సిపి నాయకులు హక్కుల రెడ్డి శ్రీనివాసులు రెడ్డి వీరారెడ్డి వెంగల్రెడ్డి ఉదయగిరి ఉపసర్పంచ్ మృతజా హుస్సేన్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# బాబు షూరిటీ భవిష్యత్తుకు పవన్ గ్యారెంటీ



**ఉదయగిరి మండలం గంగులవారి చెర్లోపల్లిలో మండల ఇంచార్జ్ కల్లూరి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జనసేన ఇంటింటి ప్రచారం..!**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ గారిని గెలిపించాలని, %ఎజూ% అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని గెలిపించాలని జనసేన పార్టీ మండల ఇంచార్జి కల్లూరి సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జనసేన జిల్లా కార్యదర్శి ఆలూరు రవీంద్ర టిడిపి, జనసేన నాయకులు కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్ గారికి మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఆల్లూరి రవీంద్ర మాట్లాడుతూ... జగన్ మోసం రెడ్డి మాటల నమ్మవద్దని ఐదు సంవత్సరాలుగా ఒక్క ప్రాజెక్టు నైనా నిర్మించారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్ ప్రకటించిన ఆరు పథకాలను తప్పకుండా అమలు చేస్తారని రాష్ట్ర భవిష్యత్తును బంగారు మయం చేస్తారని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన నిరుద్యోగ భృతి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం మూడు సిలిండర్లు ఉచిత పంపిణీ తదితర అంశాలతో కూడిన మేనిఫెస్టోను తప్పక అమలు చేస్తారని వారు తెలిపారు. ప్రస్తుత రాష్ట్రంలో అరాచకం దౌర్జన్యం నడుస్తుందని బంగారు ఆంధ్ర ప్రదేశ్ ను 20 సంవత్సరాలు వెనుకకు తీసుకెళ్లారని ఎన్డీయే కూటమి రాగానే దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దే విధంగా నిలబెడతారని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి కాకర్ల సురేష్ సొంత నిధులతో అనేకమైనటువంటి సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ ప్రజలకు చేరువయ్యారని ఇప్పటికే ట్రస్ట్ ద్వారా ఎంతో మంది యువతులకు కుట్టు శిక్షణ అందించి వారి జీవనోపాధికి బాటలు వేశారన్నారు. ఆరోగ్య రథం ద్వారా ఎంతోమందికి వైద్య సేవలు అందించారని తెలిపారు. అన్నా క్యాంటీన్ ద్వారా ఎంతోమంది పేదవారే ఆకలి తీర్చాను అన్నారు. సొంత నిధులతో మెట్ట ప్రాంత ప్రజలకు చేరువయ్యారని తెలిపారు. అధికారం ఉంటే మరెన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు సాధిస్తారు అన్నారు. కనుక ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆలూరు రవీంద్ర, మండల ఇన్చార్జి కల్లూరి సురేంద్ర రెడ్డి, జనసేన నాయకులు కుర్ర కృష్ణ యాదవ్, పెట్లు కిరణ్ కుమార్, షేక్ అఖిల్, హరినాథ్, పవన్ మరియు టిడిపి నాయకులు చింతనబోయిన తిరుపతయ్య, కుర్ర యానాదయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎన్ డి. ఎ సభ విజయం వంతం



**జోష్ లో టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు. ఆనందోత్సవాలలో మునిగి తెలుతున్న ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు.**



మర్రిపాడు.(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):ఎన్డిఎ కూటమి ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభ పూర్తి స్థాయిలో విజయవంతం అయింది ఈ సభ సోమవారం రాత్రి ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు గ్రామంలో జరిగింది మర్రిపాడు మండల టిడిపి నాయకులు ఆత్మకూరు అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభకు ఆత్మకురు నియోజకవర్గం లోని పలు మండలాలనుంచి ఎన్డి ఎ కూటమికి చెందిన టిడిపి, బిజెపి, జనసేన వేలాదిమది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్డిఎ పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ప్రజల మనిషి అని నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాడే వ్యక్తి అని అయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ అభ్యర్థిగా ఎన్నికై రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఉండి ఆత్మకూరు నియోజక వర్గానికి ఎన్నో అభివృద్ధి పనులు సాధించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు ప్రస్తుత శాసన సభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి తన సోదరుడు మాజీ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి అకాల మరణంతో చనిపోవడంతో అయన సానుభూతితో గెలిచి నియోజకవర్గనికి ఏమి అభివృద్ధి చేసారని ప్రభాకర్ రెడ్డి ప్రశ్నంచారు ఆత్మకూరు నియోజకవర్గంలో ఇసుక మట్టి మాఫియా నియోజకవర్గం గా తయారైందని అన్నారు. నియోజకవర్గం లోని మర్రిపాడు గ్రామంలో కస్తూరిభా విద్యాలయం మోడరన్ స్కూల్ ఏర్పాటు చేయించిన ఘనత రామనారాయణ రెడ్డి కె దక్కిందని అన్నారు అసెంబ్లీ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ తరుపున పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస-త్తునటువంటి వ్యక్తి ఎ 2 ముద్దాయి అని జగన్మోహన్ రెడ్డి ప్రక్కన జైలు లో చాప మీద పండుకున్నటువంటి వ్యక్తి విజయ్ సాయి రెడ్డి అని అయన ఇద్దేవా చేసారు. పశ్చిమ గోదావరి జిల్లాలో మూసి వేసిన లిక్కర్ ప్యాక్టరిని తెరిపించి జగన్ బ్రాండ్ తో పెదప్రజల ప్రాణాలను తీస్తునటువంటి వ్యక్తి విజయసాయి రెడ్డి అని ఘాటుగా విమర్శించారు. ప్రస్తుతం ఎన్డి ఎ తరుపున నిలబడిన పార్లమెంట్ వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజకీయాలో రాకముందే స్వచ్ఛందంగా వాటర్ ప్లాంట్ల ను ఏర్పాటు చేసి మంచి నీళ్లు ఇచ్చినటువంటి వేమిరెడ్డి అని ఆయన అన్నారు చీప్ లిక్కర్ పెట్టి ప్రాణాలు తీసే విజయసాయి రెడ్డి కి ఓటు వేస్తారా స్వచ్ఛమైన మంచినీళ్లు ఇచ్చినట్టు వంటి వేమిరెడ్డి కి ఓటు వేస్తారా ఆత్మకూరు ప్రజలే తేల్చుకోవాలని సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి ఆనం కోపోద్రేకమైన ఉపన్యాసం ఇచ్చారు. సిట్టింగ్ శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తన స్వంత స్వగ్రామం మర్రిపాడు లో ఉండే బ్రహ్మనపల్లి గ్రామమని మర్రిపాడు ప్రజలు ఎంతో విగ్రలు అని అయన అన్నారు. జరబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎంతో అనుభవమైన వ్యక్తి ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన దాత ఆనం రామనారాయణ రెడ్డి కి ప్రజాసేవకుడు ఎన్నో స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి పార్లమెంట్ అభ్యర్థి అయిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డ్ కి ఓటు వేసి గెలిపించాలన్నారు మరో మాజీ శాసన సభ్యులు కంభం విజయరామి రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో రాజకీయాల్లో మచ్చ లేనటువంటి వ్యక్తి ఆనం రామనారాయణ రెడ్డి అని అదేవిదంగా తన సొంత నిధులతో స్వచ్చంద కార్యక్రమాలు చేసిన వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని వారి ఇరువురిని జరగబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేసారు మరో మాజీ శాసన సభ్యులు కొమ్మి లక్ష్మి నాయుడు మాట్లాడుతూ ఆనం కుటుంబం అంటేనే జిల్లా కు ఒక బ్రాండ్ అంటే మొదటి నుంచి కూడా ఆనం కుటింబికులే ఆత్మకూరు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసారన్నారు అదేవిధంగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని కూడా పార్లమెంట్ అభ్యర్థిగా ఓట్లు వేసి దీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, నెల్లూరు మున్సిపల్ కార్పొరేటర్ రంగమ-యూర్ రెడ్డి ఆనం కౌవల్య రెడ్డి తో పాటు టిడిపి మండల అధ్యక్షులు జనార్దన్ నాయుడు తదితరులు హాజరయ్యారు

బహిరంగ సభకు హాజరైన నాయకులకు ఆత్మకూరు నియోజక వర్గ ప్రజలు బ్రాహ్మరధం పట్టారు.

# టీడీపీ నుంచి 100 కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరిక



మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి సమక్షంలో మర్రిపాడు మండలం ఇర్లపాడు గ్రామానికి చెందిన 100 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్సీపీలో చేరారు. మంగళవారం నెల్లూరులోని మేకపాటి నివాసంలో మర్రిపాడు మండల నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేకపాటి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే మేకపాటి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తామని, ఆత్మకూరు అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని పేర్కొన్నారు.

# జోరుగా సాగుతున్న ఉపాధి హామీ పథకం పనులు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని వెంకట్రావుపల్లి చెరువులో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో అడిగిన ప్రతికూలికి పని కల్పించాలని అన్నారు పని ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు హెల్త్ సిబ్బంది పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం గడ్డివాముల దగ్ధం ఆందోళనలో రైతులు రూ: 50వేల ఆస్తి నష్టంకరువు కాలంలో పశువుల మేత అగ్గిపాలు

కూసుమంచి: మండలంలోని గైగోలపల్లి గ్రామ పంచాయతీలోని ఉడుతల గూడెం హేబిటేషన్లో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో 400 గడ్డి మోపు దిండ్లు అగ్గిపాలయ్యాయి వివరాల్లోకొస్తే మండలంలోని గైగోల్లపల్లి గ్రామపంచాయతీలో ఉడతల గూడెం డబల్ బెడ్ రూమ్ పక్కన రైతులు జాల మోహన్రావు 200 గడ్డిమోపులు కంబాల పద్మ 150 గడ్డిమోపులు బెల్లి పరమేష్ 50 గడ్డిమోపులు వేసుకున్నారు. పక్కన గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను గత నాలుగు రోజుల నుండి నిలువ చేసి దానిని డంపింగ్ యార్డ్ కు తరలించకుండా పంచాయతీ సిబ్బంది సోమవారం ఉదయం 11 గంటల సమయంలో నిప్పంటించగా 12 గంటల టైం వరకు పక్కనే ఉన్న గడ్డిమోపులకు అంటుకొని దగ్ధమయ్యాయి అని రైతులు తెలుపుతున్నారు. అగ్ని ప్రమాదం జరిగిన సమయంలో స్థానికంగా రైతులు కొంత సమయం మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తూ ఫైర్ స్టేషన్కు సమాచారం అందించగా 12:30కు ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా ఫలితం లేక ముగ్గురుకు రైతులకు చెందిన గడ్డిమోపులు దగ్ధమయ్యాయి గ్రామపంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం వల్లనే తమ గడ్డి అగ్గిపాలు అయిందని స్థానిక రైతులు జాలమోహన్రావు కంబాల పద్మ బెల్లి పరమేష్ తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జాలమోహన్రావు గడ్డి కొరకు పక్క గ్రామంలోకి వెళ్లి ఒక్కొక్క మోపు రూ 100చొప్పున కొనుగోలు చేసి అదనంగా ట్రాక్టర్



కిరాయిలు కూలీల వేతనాలు తో 200 మోపులు కొనుగోలు చేశానని తెలిపారు .ప్రతి గ్రామంలో గడ్డిమోపు వంద రూపాయల ధర పలకటం తో రైతులు పశువుల మేతను ఎంతో జాగ్రత్తగా వాడుకుంటున్నట్లు తెలుపుతున్నారు. గైగోల్లపల్లి పంచాయతీ తమకు పరిహారం అందించాలని కోరుతున్నారు.

# అభివృద్ధి ఎవరు చేశారో చూసి అభివృద్ధి చేసిన వారిని గెలిపించండి: ఆనం రామనారాయణ రెడ్డి





ఏఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ ) ఏ ఎస్ పేట మండలంలోని గుంపర్లపాడు, వేల్పుల గుంట, అక్బరాబాద్ గ్రామాలలో మంగళవారం మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి అయినా ఆనం రామనారాయణ రెడ్డి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు పెద్ద ఎత్తున గ్రామ గ్రామాన హారతులు ఇస్తూ గజమాలలు వేస్తూ గ్రామాలలోకి స్వాగతం పలికారు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆయన ఆయా గ్రామాలలో ఇల్లు ఇల్లు తిరుగుతూ అభివృద్ధి చేసిన తనకు ఓట్లు వేసి గెలిపించాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గాన్ని ఎవరు అభివృద్ధి చేశారు ఏఎస్ పేట మండలాన్ని ఎవరు అభివృద్ధి చేశారు చూసి దాన్ని గుర్తించి ఆత్మకూరు నియోజకవర్గం ఎవరి హయాంలో అభివృద్ధి చెందిందో గుర్తించి ఓట్లు వేయాలని అభివృద్ధి చేసిన తనకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు మరి ఇటీవల గత పది సంవత్సరాల నుండి ఏఎస్పేట మండలం లో ఏ గ్రామంలో కూడా ఎటువంటి అభివృద్ధి జరగలేదని గతంలో నేను ఎమ్మెల్యేగా మంత్రిగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ఇటీవల ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదని ఆయన తెలిపారు కావున గతంలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసిన తనకు రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పేట మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు నియమించిన సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని ఏఈ ఆర్ఓ నెహ్రూ బాబు పేర్కొన్నారు ఉదయగిరి తాసిల్దార్ కార్యాలయం లో సెక్టార్ల్ అధికారులు బిఎల్ఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత సెక్టాల్ బి ఎల్ వాళ్లపై ఉందన్నారు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు కమిషన్ నిబంధన ప్రకారం

# పాఠశాలలు విడిచి వెళ్ళు విద్యార్థులకు తప్పనిసరిగా స్కూల్ మ్యాపింగ్ చేయాలి



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : ఉదయగిరి మండల పరిధిలోని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కుర్రపల్లి మరియు నేలటూరు పాఠశాలలను తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ 1,2 తరగతులు మాత్రమే నిర్వహించే మెర్జెడ్ స్కూల్స్ , ఒకటి నుండి ఐదు తరగతులు వరకు నిర్వహించే ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు 2,5,7 లేదా 8 తరగతుల విద్యార్థులను వారు ఏ ఏ పాఠశాలలో చదివిదరు ఆ పాఠశాలను తప్పనిసరిగా చైల్డ్ ఇన్ఫో సైట్ నందు స్కూల్ మ్యాపింగ్ ఈరోజు సాయంత్రం లోపల చేయవలెనని సూచించారు. అదేవిధంగా ఈనెల 23వ తేదీ లోపల పేరెంట్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల ప్రగతిని వారి వారి తల్లిదండ్రులకు తెలియజేసి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వాలని చెప్పారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్సే టు మార్కులను త్వరితగతిన ఆన్లైన్ చేయాలని తెలియజేశారు.అదేవిధంగా మనబడి నాడు నేడు పనులను నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని తెలియజేశారు. ముఖ్యంగా నేలటూరి ప్రాథమిక పాఠశాలలో ఆ గ్రామం నందు దేవస్థానము నిర్మిస్తున్న కార్మికులు పాఠశాలలోని అదనంగా ఉన్న భవనంలో వసతి ఉన్నట్లుగా ఎంఈఓ దృష్టికి రావడంతో ఎలక్షన్ నేమాలి నేపథ్యంలో పాఠశాలలలో ఏ విధమైన బయటివారు వసతి ఉండకూడదని గ్రామ వం స్తు ల కు ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుర్రపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి సుభాషిని మరియు నేలటూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కే షఫీ అహ్మద్ పాల్గొన్నారు.

# 98 పద్యాలను ముక్తకంఠంతో పలికిన విద్యార్థి ప్రవీణ



**ప్రథమ బహుమతి పొందిన ప్రవీణకు పలువురు అభినందనలు**

చేజర్ల ఏప్రిల్ 16 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) మండలంలోని పెల్లేరు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో శ్రీరామనవమి సందర్భంగా మంగళవారం శత పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 98 పద్యాలను ఏకధాటిగా చెప్పిన 5 వ తరగతి చదువుతున్న నలగట్ల ప్రవీణ అనే విద్యార్థిని పలువురు అభినందించారు. ఈ పోటీలో ప్రవీణ ప్రథమ బహుమతి పొందగా తనుశ్రీ ద్వితీయ బహుమతి షేక్ రెజీనా తృతీయ బహుమతి పొందారు. శత పద్యాల పోటీ ఏర్పాటు చేసి పిల్లల్లో దాగి వున్న మేదోశక్తి ని వెలికి తీసిన ఉపాధ్యాయురాలు వరలక్ష్మిని మరియు విజేతలైన విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు.

# టీడీపీలో చేరిన వైఎస్సార్‌సీపీ సర్పంచ్.. ఎస్. కె బీబిజాన్

**పార్టీ లోకి ఆహ్వానించిన వి. పి. ఆర్.,మాజీ మంత్రి ఆనం :**

మర్రిపాడు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయారని స్థానిక సర్పంచ్ బీబీజాన్ ఆవేదన వ్యక్తం చేసారు.. ఈ నాలుగు సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదని సర్పంచ్‌లు రోడ్లు బాట పట్టారని . పంచాయతీలో అభివృద్ధి చేయలేకపోయామని వాపోయారు. ఈ తరుణంలో విసిగిపోయిన మర్రిపాడు వైఎస్సార్‌సీపీ సర్పంచ్ ఆ పార్టీకి భారీ షాక్ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీ కండువాను కప్పుకున్నారు. వైస్ సర్పంచ్ గంగవరపు చెన్నపు నాయుడు మాజీ ఎంపిటిసి సోంపల్లి ఓబులేసు, బాలయ్య. తో కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ఆరాచక పాలనకు ముగింపు పలికేందుకు జనం సిద్ధంగా ఉన్నారని, దీనికి టీడీపీలో చేరికలే నిదర్శమని సర్పంచ్ బీబీజాన్ అన్నారు. సోమవారం ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడు మండల కేంద్రంలో టీడీపీ మండల నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాగళం బహిరంగ సభలో వైఎస్సార్‌సీపీని వీడి సర్పంచ్ బీబీజాన్,వైస్ సర్పంచ్ గంగవరపు చెన్నపు నాయుడు మాజీ ఎంపిటిసి సోంపల్లి ఓబులేసు, బాలయ్య. టీడీపీలో చేరారు. వారికి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతులు మీదుగా టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా









ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చి నారాచంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా మారనుందన్నారు.వైఎస్సార్‌సీపీ తరుపున పోటీ చేసి గెలిచినప్పటకీ. నాలుగు సంవత్సరాలుగా తాను పంచాయతీ అభివృద్ధికి ఏమీ చేయలేకపోయానని, పంచాయతీలోని ప్రజలకు కానీ ఎటువంటి పనులు చేయలేకపోయానని, ప్రజలు తనపై పెట్టుకొన్న నమ్మకాన్ని ఒమ్ము చేశానని.. తనను క్షమించమని కోరారు.మర్రిపాడు మండలంలో టిడిపి పార్టీ కి అధిక సంఖ్యలో ఓట్లు వస్తాయని మండలంలో టిడిపి మెజారిటీ కి కృషి చేస్తామని

# ఉదయగిరిలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా



**మూడవ రోజు బీసీ కాలనీ నందు గ్యాస్ సిలిండర్ పై మహిళలకు అవగాహన సదస్సు**

**అగ్నిమాపక శాఖ అధికారులు ఎం చంద్రమౌళి ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి : మండల కేంద్రమైన ఉదయగిరి బీసీ కాలనీ నందు గ్యాస్ సిలిండర్ పై మహిళలకు అవగాహన కార్యక్రమం సిబ్బందికి భద్రతను నిర్ధారించండి దేశ నిర్మాణానికి సహకరించండి అంటూ మూడవ రోజు వారోత్సవాల్లో భాగంగా అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101 లేదా 112 కి సమాచారం అందించాలని అన్నారు అగ్ని ప్రమాదాలు గ్యాస్ లీక్ వల్ల గాని బాణాసంచా కాల్చినప్పుడు గాని రెగ్యులేటర్ లో ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు గాని ప్రమాదాలు జరుగుతాయని అన్నారు అగ్ని ప్రమాద నివారణ పద్ధతులు వాటి చర్యలు ఎలా అనే విషయంపై అవగాహన కల్పించడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్తిగా ఎండిన గడ్డిని మాత్రమే గడ్డివాములుగా వేయండి గడ్డివాములు నుండి నివాసములకు తప్పనిసరిగా 60 అడుగుల దూరం పాటించవలెను గుడిసెకు గుడిసెకు మధ్యన కనీస దూరం పాటించవలెను బహిరంగ మంటలను అనుమతించరాదు దీనివలన నిప్పురవ్వలు గాలిలో ఎగిరి అగ్ని ప్రమాదాలకు కారణమగును అందుబాటులో తగినంత నీటిని బిందెలతో గాని కడవలతో గాని నిలువ చేస్తూ కొనవలెను వంట పొయ్యి దగ్గరగా వంట చెరుకు నిలువ ఉంచరాదు వంట పొయ్యిని ఉపయోగించిన తర్వాత నుసి బొగ్గుని పూర్తిగా ఆర్పకుండా చెత్తకుప్పలలో పారవేయరాదు దీని వలన తిరిగి మంటలు ఏర్పడి అగ్ని ప్రమాదాలు జరుగుటకు అవకాశం కలదు పూరి గుడిసెలు ఇళ్లల్లో కిరోసిన్ దీపాలను తగినంత రక్షణతో ఉపయోగించాలి గడ్డివాములకు దగ్గరగా ఎటువంటి అద్దం ముక్కలను ఉంచరాదు పడవేయరాదు గుడిసెల్లో ఎలక్ట్రికల్ వైర్లు యొక్క జాయింట్లు ఉండరాదు మరియు ఒక ప్లగ్గుతో ఎక్కువ కనెక్షన్లు ఇవ్వరాదు ఎలక్ట్రికల్ విడి వైర్లను సాకెట్ లో పెట్టరాదు కచ్చితంగా ప్లగ్గులను ఉపయోగించవలెను విద్యుత్ తీగల కు దగ్గరలో కింద గడ్డివాములను వేయరాదు ఈ విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పార్లమెంట్ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి.



**పార్లమెంట్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దూలం వెంకటరమణ రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి మల్లారెడ్డి**

రామన్నపేట - వాస్తవ తెలంగాణన్యూస్ : నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 17న భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని పార్లమెంట్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి దూలం వెంకటరమణ, రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగి మల్లారెడ్డిలు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జిపి గార్డెన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు. శాసనసభ ఎన్నికల మాదిరిగానే మండల వ్యాప్తంగా 509 బూత్ కమిటీల ద్వారా 800 మంది కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ గెలుపుకై సిద్ధంగా ఉన్నారని అన్నారు. పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఓట్లతో గెలుపు తథ్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శాసనసభ ఎన్నికల్లో నకిరేకల్ భారీ మెజార్టీ సాధించారని నేడు కూడా గెలుపొందడం ఖాయమని అన్నారు. గతంలో ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆరోపించారు. కేవలం సోషల్ మీడియా ద్వారానే ప్రచారం చేసుకుంటూ హంగు ఆర్భాటాలకే తప్ప అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికులగా పనిచేసి పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, నాయకులు గంగుల వెంకట రాజి రెడ్డి, కూనురి సాయికుమార్ గౌడ్,జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, మేడి రవిచంద్ర, వనం చంద్రశేఖర్,గోదాసు పృథ్వీరాజ్, జెల్లా వెంకటేశం,బత్తుల కృష్ణ గౌడ్, పున్న రమేష్, ఎండి అక్రమ్, సాల్వేర్ లింగం, బండ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రానైట్ మార్బుల్ అమాలి రేట్లు పెంచాలి



కూసుమంచి వాస్తవ తెలంగాణ: గ్రానైట్ మార్బుల్ హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంచాలి ఖమ్మం నగరంలో గ్రానైట్ మార్బుల్ షాపుల్లో పని చేస్తున్న హమాలీ కార్మికుల యొక్క కూలి రేట్లు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా తమ యొక్క వేతనాలు పెంచాలని రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే వేతన ఒప్పందం చేయాలని కోరుతూ అనేక దఫాలుగా యాజమాన్యాలతో చర్చలు జరిపి చర్చల విఫలం కావడంతో హమాలి కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంగా మంగళవారం ఖమ్మం నగరంలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య పాల్గొని ప్రసంగిస్తూ యాజమాన్యాలు తమ వైఖరిని మాని కార్మికుల్ని ఆదుకోవాలని పెరుగుతున్న నిత్యవసరాలు అనుకూలంగా తమ కూలి రేట్లు పెంచాలని కోరుతున్న యాజమాన్యాలు మాత్రం నిమ్మకు నీరఎతున్నట్లుగా వ్యవహరించడం చాలా విషాదకరమని వారు అన్నారు ఆరుగాలం పనిచేస్తున్న హమాలి కార్మికుల పట్ల ఇంతటి నిర్లక్ష్యం సరియైనది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా యాజమాన్యాలు తక్షణమే వేతన ఒప్పందం చేసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు ఎగుమతులు దిగువఎతులు చేస్తూ మిల్లు కారా%ంనాలు కర్మాగారాలు షాపుల్లో సిమెంటు ఐరన్ తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు చట్టబద్ధమైన హక్కుల లేకపోవడం వల్ల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు పనిచేస్తున్న ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగితే యాజమాన్యాల సహకారంతో కొంత ఆర్థిక సహకారం స్తున్నారే తప్ప ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు లేకపోవడం వల్ల హార్దికపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. ఎగుమతులు దిగుమతులు చేసే హమాలీ కార్మికులకు తక్షణమే పని భద్రతతో కూడిన సమగ్ర సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని 65 ఏళ్ల నిండిన కార్మికులకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా తిరుపయ్య దాసు నాగరాజు సతీష్ శోభన్ జయరాజు రంజాన్ కృష్ణ రామరాజు స్వామి శ్రీను బజార్ రవిందర్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన శివరామకృష్ణ



కూసుమంచి వాస్తవ తెలంగాణ : పాలేరు నియోజకవర్గ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన చావా శివరామకృష్ణ శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకుంటున్న సందర్భంగా పాలేరు నియోజకవర్గ ప్రజలకు జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.లోక కల్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర భార్యాభర్తల బంధం అజరామరమైనదని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని అభివర్ణించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని సీతారామచంద్రులను చావా శివరామకృష్ణ ప్రార్థించారు.దర్మబద్ధమైన ఆదర్శ జీవితానికి, ప్రజాభీష్ట పాలనకు శ్రీరాముడే మార్గదర్శి అని ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అభివర్ణించారు.శ్రీరామనవమి పర్వదినాన్ని, రాముల వారి కల్యాణాన్ని నియోజకవర్గ ప్రజలు వైభవంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం



**వినతి పత్రం ఇస్తున్న సి ఐ టి నాయకులు**

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి:అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిడిపిఓ పచ్చవ లావణ్య కు ఉదయగిరి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకురాలు రజియా వినతి పత్రం అందజేశారు సమ్మె కాలంలో 42 రోజులకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగేశ్వరావు సిపిఎం మండల కార్యదర్శి షేక్ పరిద్దీన్ భాష తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు బిటి నాయుడుని తొలగించడం అన్యాయం ఆలూరు వాల్మీకులు.

ఆలూరు ఏప్రిల్ 16 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు పట్టణంలో కర్నూలు జిల్లా వాల్మీకి బోయ సాధికారిత కమిటీ కర్నూలు జిల్లా కన్వీనర్ బోయ భాస్కర్ నాయుడు మరియు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు నాగరాజు, టీడీపీ పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, వాల్మీకి నాయకులు ఉరుకుంద, మల్లి, నారాయణ తదితరులు సమావేశమై మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బిటి నాయుడు ను అధ్యక్ష పదవి నుండి తొలగించి జిల్లా వాల్మీకులను అవమానపరిచినట్లు అయిందన్నారు. కర్నూలు జిల్లా అధ్యక్ష పదవిని చేపట్టిన బీటీ నాయుడు అతి కొద్ది నెలల్లోని తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం జరిగింది. కర్నూలు జిల్లాలో వాల్మీకుల జనాభా అత్యధికంగా కలిగి ఉన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీకి ఎన్నో సేవలు చేస్తూ ఎంతోమంది ప్రాణ త్యాగం చేయడం జరిగింది అటువంటి వారికి తెలుగుదేశం పార్టీ సరైన గుర్తింపు ఇవ్వడం లేదు కర్నూలు జిల్లాలో వైయస్సార్ పార్టీ వాల్మీకులకు ఎంపీ ఎమ్మెల్యే టికెట్లు ఇస్తూ జిల్లాలో ఎమ్మెల్సీగా కేడీసీసీ చైర్మన్ గ్రంథాలయ చైర్మన్ పదవులు ఇచ్చినారు తెలుగుదేశం పార్టీ వాల్మీకులకు సరైన గుర్తింపు



ఇవ్వకుండా అవమానం చేసినట్లు వాల్మీకులంతా బాధపడుతున్నారు కావున మరొక్కసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా నారా చంద్రబాబునాయుడు ఆలోచించి జిల్లా అధ్యక్షునిగా బీటి నాయుడుని నియమించవలసిందిగా కర్నూలు జిల్లా వ్యాప్తంగా వాల్మీకులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు పట్టణ వాల్మీకులు బోయ సోదరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వీరభద్ర గౌడ్ కి ఘనస్వాగతం పలికిన చిప్పగిరి మండల టిడిపి నాయకులు.

ఆలూరు ఏప్రిల్ 16 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకులు వీరభద్ర గౌడ్
సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చిప్పగిరి మండలం ఏరూరు గ్రామంలో పర్యటించారు. ముందుగా గ్రామంలోకి వచ్చిన వీరభద్ర గౌడ్ కి టిడిపి నాయకులు,జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికి,పెద్దఎత్తున సత్కరించటం జరిగింది. వీరభద్ర గౌడ్ ఆధ్వర్యంలో హోలహర్వి మండల వైసిపి కన్వీనర్ భీమప్ప చౌదరి, జడ్పీటీసీ లింగప్ప, అర్దగేరి సర్పంచ్ తనయులు హరికృష్ణా రెడ్డి, డీలర్ దుర్గప్ప, వైసిపి యూత్ లీడర్ అర్దగేరి ఉసేని, గాదిలింగప్ప వారి అనుచరులు దాదాపు 100 వైసిపి కుటుంబాలు హోలహర్వి మండలం వివిధ గ్రామలనుండి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి వీరభద్ర గౌడ్ టిడిపి కండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలమవుతుందన్నారు ప్రతి రైతుకు సాగునీరు తాగునీరు అందించుటకు తెలుగుదేశం పార్టీ ముందు వరుసలో ఉ ంటదన్నారు. ఆలూరు నియోజకవర్గం కరువు కాటకాల నుండి విముక్తి చెందాలంటే వేదవతి ప్రాజెక్టు పూర్తి కావాలి అన్నారు. వేదవతి ప్రాజెక్టు పూర్తి కావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి. అదేవిధంగా నగరుడైన రిజర్వాయర్ పూర్తి చేయాలన్న తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలన్నారు. ప్రస్తుత వైసిపి నాయకులు అరకొర పనులు చేసి వేదవతి ప్రాజెక్టు నగరడం రిజర్వాయర్ రెండు పనులను మధ్యలో ఆపి రైతులను నట్టేట ముంచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరి ముఖ్యంగా హంద్రీనీవా కాలువకు తూము ఏర్పాటు చేసి చెప్పగిరి మండలాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మీరందరూ నన్ను గెలిపిస్తే నేను ఆ బాధ్యతను మోసుకొని తక్షణ చర్యగా హంద్రీనీవా కాలువకు తూము ఏర్పాటు చేస్తానని మీ సముఖమున నేను హామీ ఇస్తున్నానని ఆయన అన్నారు. ఆయన మాటలకు ప్రజలు రైతులు అర్షద్వనాలు వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అమ్మ ఒడి పథకం ద్వారా బడికి వెళుతున్న ప్రతి బిడ్డకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సర్వీసు, సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,



18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇచ్చి ఆదుకుంటామని అదేవిధంగా ప్రతి గ్రామంలో తాగునీరు కొరత లేకుండా చూసే బాధ్యత మాపై ఉంది అని అన్నారు కావున అమ్మలారా అక్కలారా అన్నలారా సహోదరులారా మీరంతా ఏ ప్రభుత్వము వస్తే మనకు మంచి జరుగుతుందని అనుకుంటున్నారో అది మన తెలుగుదేశం పార్టీ అని నేను సాగర్వంగా చెబుతున్నాను అన్నారు. కావున ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో నన్ను గెలిపించాలని ప్రతి ఒక్క ఓటరు మహాసేయులకు పాదాభివందనం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గ పరిశీలకులు కరువ గంజె నాగరాజు ,అలాగే ఏరూరు గ్రామ టిడిపి నాయకులు మరియు మండల మరియు ఆలూరు తాలూకా టిడిపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు,అలాగే టిడిపి ఎంపీపీ లు, జెడ్ పి టి సి లు ఎంపీటీసీలు,సర్పంచ్ లు, తాలూకా స్థాయిలో వివిధ హోదాలలో ఉన్న టిడిపి నాయకులు,కార్యకర్తలు అలాగే నందమూరి,నారా అభిమానులు, బి వి జి అభిమానులు అలాగే ఐ టి డి పి, టి ఎన్ టి యు సి, టీఎన్ఎస్ఎఫ్,తెలుగు యువత టీమ్ సభ్యులు అందరూ

# ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సర్వంసిద్ధం కలెక్టర్ పి.రంజిత్ బాషా



బాపట్ల జిల్లా బాపట్ల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభించడానికి అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఆర్వో కార్యాలయాన్ని కలెక్టరేట్ లో ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గానికి నామినేషన్ వేసే అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ కింద రూ.25వేలు డిపాజిట్ చేయాల్సి ఉందన్నారు. బాపట్ల ఎస్సీ రిజర్వ్ కావడంతో ఎస్సీ అభ్యర్థులైతే 50శాతమే డిపాజిట్ చేయడానికి ఈసిఐ వెసులుబాటు కల్పించిందన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలలో నామినేషన్ వేసే అభ్యర్థులు రూ.10 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చేయాల్సి ఉందన్నారు. ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గాలలో 50శాతమే డిపాజిట్ ఉంటుందన్నారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థి, తనతో పాటు మరో నలుగురికి మాత్రమే ఆర్ వో వద్దకు అనుమతిస్తామన్నారు. ఉదయం 11 నుంచి సాయంత్రం మూడు గంటల వరకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసుకోవచ్చన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా తెలిపారు. సి-విజిల్ లో నమోదైన 270 ఫిర్యాదులను పరిశీలించి తక్షణమే చర్యలు తీసుకున్నామన్నారు. కోడ్ ఉల్లంఘించిన ఉద్యోగులు, వాలంటీర్లనపై చర్యలు తీసుకున్నామన్నారు. ఎంసీసీ కింద నాలుగు కేసులు నమోదయ్యాయన్నారు. నామినేషన్ సమయంలో ఆర్ఓ కార్యాలయం వద్ద వీడియోలు, సీసీ కెమెరాల నిఘా ఉంటుందని వివరించారు. నామినేషన్ దాఖలు చేసే ప్రతి అభ్యర్థి ప్రపోజర్ పేరు ఓటరు జాబితాలో ఉందా లేదా పరిశీలించుకోవాలన్నారు. నామినేషన్ ప్రక్రియపై సందేహాలు నివృత్తి చేసుకోవడానికి కలెక్టరేట్ లోని డిఆర్ఓ ను సంప్రదించాలన్నారు. నామినేషన్ ప్రక్రియ తదుపరి అభ్యర్థులు తమకు ఏజెంట్లు నియమించుకోవచ్చన్నారు. జిల్లా సరిహద్దులలో 24 గంటల పాటు పనిచేసే నిరంతరం నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. జిల్లాలో 54 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లు పనిచేస్తున్నాయని, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేశామన్నారు. 12 చెక్ పోస్టుల వద్ద స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీములు రేపటి నుంచి పనిచేస్తాయన్నారు. కోడ్ వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు నగదు, మద్యం, వెండి, బంగారం, ఇతర కానుకల రూపంలో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఇచ్చే బహుమతులను సీజ్ చేయగా వాటి విలువ రూ.2.72 కోట్లు ఉందన్నారు. యంత్రాంగం సమర్థంగా పనిచేస్తుందని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, మల్లేశ్వరి, బిజెపి నాయకులు కెవి రామకృష్ణ, బి ఎస్ పి నాయకులు కె.కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, సిపిఎం నాయకులు శరత్, వైసిపి నాయకులు ఐ మాల్యాద్రి, టిడిపి నాయకులు ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ గెలిస్తే గూడూరును నెల్లూరులో కలిపేస్తాం

**తొలి సంతకం డీఎస్సీ పైనే**
**ప్రయివేటు ఉద్యోగులకూ హెల్త్ కార్డుల మంజూరు**



**వలస పక్షులను నమ్మకండి ఓడినా.. గెలిచినా.. గూడూరులోనే ఉంటా.ప్రయివేటు స్కూల్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సులో మాజీ ఎమ్మెల్యే వెల్లడి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే**
**మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ను సన్మానిస్తున్న ప్రయివేట్ స్కూల్స్ యాజమాన్యం**
**16జీడీఆర్3 - హాజరైన ఉపాధ్యాయులు**

గూడూరు, వాస్తవ తెలంగాణ : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గూడూరును యథాతథంగా నెల్లూరు జిల్లాలోనే కలిపేస్తామని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం గూడూరు రెండవ పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఫంక్షన్ హాలులో అపస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రయివేటు స్కూల్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే గూడూరును తిరుపతి జిల్లా నుండి వేరుచేసి నెల్లూరులోనే కలిపేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రయివేటు ఉపాధ్యాయులకూ హెల్త్ కార్డుల మంజూరు చేస్తామన్నారు. సీపీఎస్ పై అసెంబ్లీలో గళం విప్పిన ఒకే ఒక్క ఎమ్మెల్యేనన్నారు. ప్రయివేటు ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. ఓడినా గెలిచినా గూడూరులో ఉంటానన్నారు. మీతోనే ఉంటా,అందరికీ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. వలస పక్షులను నమ్మొద్దని, ఓడినా, గెలిచినా కనబడరన్నారు. రాష్ట్రం బాగు పడాలన్నా, మన బిడ్డల భవిష్యత్తు బాగుపడాలన్నా టీడీపీని గెలిపించుకోవాలన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ పై పెడుతారన్నారు. 20 లక్షల ఉద్యోగాల టీడీపీ ప్రభుత్వం లక్ష్యమన్నారు. 40 ఏళ్లలోపు నిరుద్యోగులకు 3 వేలు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. 19 నుండి 50 ఏళ్ల వరకూ ప్రతి మహిళకూ రూ. 1500 నెలనెలా అందిస్తామన్నారు. ఎంతమంది పిల్లలున్నా అమ్మ ఒడి కింద ఒక్కొక్క విద్యార్థికి 15 వేల రూపాయలు అందిస్తామన్నారు. శాస్వత మంచినీటి వసతి కోసం గూడూరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మిస్తాన్నారు. రైతులకు ఏడాదికి రూ. 20 వేలు అందిస్తామన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎన్నికల్లో టీడీపీ సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్వీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరెస్పాండెంట్ కేఆర్. రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వ హయాంలో మద్యం ఏరులై పారుతోందని, మహిళల పుస్తెలు తెగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు, ప్రశ్నించిన వారిని హత్య చేసి పార్శిల్ ఇళ్లకూ పంపడం, చెత్త పన్ను, ఇంటి పన్నులను మూడు రెట్లు పెంచేయడం గమనిస్తూనే ఉన్నామన్నారు. స్థానికుడు, అనుభవజ్ఞుడైన పాశిం సునీల్ కుమార్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల ఓట్లు వేయించాలని కోరారు. అంతకుముందు వివిధ ప్రయివేటు స్కూల్స్ నిర్వాహకులు ఆజీ ఎమ్మెల్యేని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంది మండలం బాలకృష్ణమనాయుడు, దశరథరామిరెడ్డి, టీడీపీ నాయకులు బిల్లు చెంచురామయ్య, ఎండీ. అబ్దుల్ రహీం, చాన్ బాష, మస్తాన్ నాయుడు, నవకోటినాయుడు, చంద్రమోహన్, పవన్ కుమార్, రూపవతి మల్లి, జమీర్, పట్టణ ప్రయివేటు స్కూల్స్ ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఆటోనగర్ ఏర్పాటు కు కృషి చేస్తా

బాపట్ల జిల్లా పర్చూరు వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ముస్లింల అభ్యున్నతే తెలుగుదేశం లక్ష్యం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు సైడ్ డ్రెయిన్ల నిర్మాణం చేపడతా గొట్టిపాటి నగర్ లో షాది ఖానా నిర్మాణం చేపడుతాం అవసరమైన అన్నిచోట్ల కబ్రస్తాన్ ఏర్పాటు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి ఏలూరి సమక్షంలో టిడిపిలో చేరిన గొట్టిపాటి నగర్ చెందిన 20 కుటుంబాలు మార్టూరులో ముస్లిం సోదరుల అభ్యున్నతి కోసం ఆటోనగర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీకి బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. మంగళవారం ఏలూరి క్యాంప్ కార్యాలయంలో మార్టూరు గొట్టిపాటి నగరకు చెందిన 20 కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ముస్లింల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇంకొల్లులో ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఇంకొల్లు బహిరంగ సభలో ప్రకటించారని ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు. మార్టూరు పర్చూరులో సైతం ఆటోనగర్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తానన్నారు. నియోజకవర్గంలో 25వేల మందికి రెండు సెంట్లు చొప్పున స్థలాలు అందించి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటానన్నారు. గొట్టిపాటి నగర్ మిగిలిన ప్రధాని రహదారులు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణం



చేపడతానన్నారు. గొట్టిపాటి నగర్ లో ముస్లిం సోదరుల కోసం షాది ఖానా నిర్మాణం చేస్తానన్నారు. నియోజకవర్గంలో అవసరమైన అన్నిచోట్ల కబ్రస్తాన్ ఏర్పాటు చేసేలా చూస్తానన్నారు. జనాజ కోసం మండలానికి ఒక వాహనాన్ని ఏర్పాటు చేసేలా మన ప్రభుత్వంలో చర్యలు తీసుకుంటానని చెప్పారు. తెలుగుదేశం పార్టీలో చేరినవారిలో....ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో షేక్ ఇస్మాయిల్ (ఈసా), షేక్ సుభాని, షేక్ కాలేషా వలి, షేక్ కరీం భాషా, సోడాగుడి అజయ్, షేక్ బాజీ, షేక్ సుభాని
షేక్ సుభాని, షేక్ బాజీ (రెడ్), పఠాన్ ఉమర్ అహ్మద్,షేక్ నాగుర్ వలి, షేక్ సుభాని,షేక్ జిలాని, షేక్ గౌస్, పఠాన్ బాజీ, షేక్ యూసుఫ్ లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి రజాక్, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షుడు ఫరూక్, ఉస్మాన్, జిలాని, సుభాని, మౌలాలి, రహిమ , కాసిం, ఖాదర్ వలీ, తదితరులు ఉన్నారు.

# వైసిపితోనే సంక్షేమ అభివృద్ధి కరణం గీత



బాపట్ల జిల్లా చీరాల వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర సంక్షేమ అభివృద్ధికి చీరాల నియోజకవర్గ అభివృద్ధికి కరణం వెంకటేష్ కావాలని కరణం గీత అన్నారు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కరణం గీత మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి గా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కరణం వెంకటేష్ బాబు బలరామకృష్ణమూర్తిలు పరిపాలించారని అన్నారు గత ఐదేళ్లలో ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో ఏ ప్రభుత్వ బడినడిగినా ఏ ప్రభుత్వ ఆసుపత్రిని అడిగిన తెలుస్తుందని ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేయాలని అన్నారు మోడల్ టౌన్ గా మారాలంటే అందరివాడేనా కరణం వెంకటేష్ మనందరం ఐక్యమత్యంతో వెంకటేష్ ని నందిగం సురేష్ ని గెలిపించుకుందాం....అప్పుడే ఆంధ్ర రాష్ట్రం అదే విధముగా చీరాల నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తుంది అని గడప గడపకు వెళ్లి ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించిన....కరణం గీతా గోరంట్ల సుధరాణి ఈ కార్యక్రమంలో జిల్లా వాణిజ్య అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, చిన్ని లీలాధర్,పేసాగం లక్ష్మీ నారాయణ,పచ్చి పులుసు మధుసూదన్ రావు, మువ్వల శివ,మేడూరి శివ, గుర్రం రాఘవ,గుర్రం బద్రి, బాంబే సురేష్, దీవెన సంతోష్, మేడూరి అరుణ,అరవపల్లి లీల,రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్,పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లీ వైష్ణవి,10వ వార్డు కౌన్సిలర్-క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు,గోలి స్వాతి రవి, కో ఆప్షన్ సభ్యులు షేక్ ఫాతిమా,కోడూరి నాగజ్యోతి,చీరాల మండలం మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ, అమర్తపూడి రమాదేవి,జనరల్ సెక్రటరీ చిలుకోటి శ్రీనివాసరావు,మామిడాల సుబ్బారావు,వాసిమల్ల బ్రదర్స్,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# నమ్మక ద్రోహులకు బుద్ధి చెప్పండి




**నమ్మకస్తులను ఆదరించండి**
**వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి పిలుపు**



గూడూరు, వాస్తవ తెలంగాణ : మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డిగూడూరు నమ్మకస్తులను ఆదరించి నమ్మకద్రోహులకు రానున్న ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కోట మండలంలో వైసీపీ అభ్యర్థి మేరిగ మురళీధర్, వైసీపీ నాయకులతో కలిసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. వంజివాక దళిత కాలనీలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మానికి అధర్మానికి నడుమ జరుగుతున్నళయుద్ధంలో ప్రజలందరూ ధర్మం వైపు నిలబడాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి కరోనా క్లిష్ట సమయంలోనూ ప్రజల వెంటే ఉన్నారని, దేశంలో ఎవరూ అమలుచేయనన్ని సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్న ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీ వేకువజామున ఐదు గంటలకే పింఛన్ అందించిన ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. జగన్మోహన్ రెడి సీఎం కావాలంటే మురళి అన్నను గెలిపించుకోవాలన్నారు. అలాగే కేంద్ర నిధుల కోసం ఎంపీ గురుమూర్తి ని గెలిపించాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ మాట్లాడుతూ ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి మీలో ఒకడినై కృషి చేస్తానన్నారు. ప్రజలలో వైసీపీకి ఉన్న ఆదరణ చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. శ్యామ్ ప్రసాద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు కొత్తపాలెం, గోవిందపల్లి, సిద్ధవరం, ఉత్తమ నెల్లూరు, కర్లపూడి, దొరువుకట్ట, అల్లంపాడు, ఉచ్చూరువారి పాలెం గ్రామాలలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వాకాడు మండల వైసీపీ నాయకులు, మూలి కిషోర్ రెడ్డి, ప్రజలు భారీ

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028